# బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

- ఎళ్ల వేళ లా ప్రజలకు అందుబాటులో ఉండే తనను మరోసారి ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



కాసిపేట : గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబర్ 20 : ప్రజలకు నిరంతరం స్థానికంగా అందుబాటులో ఉండే తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య కోరారు. సోమవారం బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సతీమణి జయతార, కూతుళ్లతో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. సింగరేణి పట్టాలు అందించిన తనకు మాత్రమే బెల్లంపల్లిలో ఓటు అడిగే హక్కు ఉందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ తనను ఆశీర్వదించి బీఆర్ఎస్ నుంచి టికెట్ కేటాయించారని గుర్తించారు. కేవలం ఎన్నికల సమయంలో నోట్ల కట్టలతో వచ్చే బడా వ్యాపారులను నమ్మకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే తనకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. వాళ్ల బలం నోట్ల కట్టలయితే, నా బలం పేదల ఆశీర్వాదమని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ అవలంబిస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు కొనసాగాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలను మరిన్ని కొనసాగించాలనే లక్ష్యంతో అద్భుతమైన ఎన్నికల మ్యానిఫెస్టోను తీసుకువచ్చారని తెలిపారు. ప్రతి కుటుంబానికీ జీవిత బీమా ప్రకటించడం దేశంలో ఎక్కడా లేదని గుర్తు చేశారు. రైతు బంధును ఐదేళ్లలో రూ. 16వేలు చేస్తారని వివరించారు. మహిళలకు రూ. 3వేల ఆర్థిక సాయం చేయనున్నారని తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్లు గోసిక రమేశ్, నెల్లి శ్రీలత, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిక ..**తాండూర్ మండలానికి చెందిన ఇతర పార్టీలకు చెందిన 20 మంది నాయకులు సోమవారం దుర్గం చిన్నయ్య నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు హశం అలీ, రెహమత్ అలీ, హశం, అన్వర్, ఎం.డీ.అన్వర్, ఎం.డీ హజీమ్, దుర్గయ్య, అంజయ్య, దీపక్, రహీం, ఆసద్, అంకూశ్, దావుద్ అలీ, షేక్ నియస్, తాండూర్ మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**ఎమ్మెల్యేకు మద్దతు తెలిపిన కోమటిచేను గ్రామస్తులు**

కాసిపేట, నవంబర్ 20 : బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యకే మా మద్దతు ఉంటుందని, బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యకు హామీ ఇచ్చారు కాసిపేట మండలంలోని కోమటిచేను గ్రామస్తులు. సోమవారం స్వయంగా గ్రామానికి ఆహ్వానించి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో మాట్లాడారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. మంచి చేశారు తప్పకుండా గెలుస్తారని పేర్కొన్నారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య గ్రామస్తులతో పలు అభివృద్ధి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు దుర్గం పోశం, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంటెంకి వాస్‌దేవ్, ఎంపీటీసీ చంద్రమౌళి, ఉప సర్పంచ్ సూర్య ప్రకాశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పని చేసే నాయకుడికే పట్టం కడుదాం..**

తాండూర్, నవంబర్ 20 : పని చేసే దమ్మున్న నాయకుడికే బెల్లంపల్లి నియోజకవర్గంలో పట్టం కడుదామని జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, రెతు బంధు సమితి మండల కన్వీనర్ దత్తాత్రేయ రావు, యూత్ సభ్యులు, మైనార్టీ నాయకులు, గిరిజన నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని తాండూర్, కర్షలగట్టం, సుభద్ర కాలనీ, బారెవాడ, గిరిజన గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య గెలుపు కోరుతూ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గం చిన్నయ్య గెలుపుతో బెల్లంపల్లి నియోజకవర్గం రూపురేఖలు మరింతగా మారిపోతాయని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి దుర్గం చిన్నయ్యను భారీ మెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.



కాసిపేట : గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య

**బీఆర్ఎస్‌ను గెలిపించాలి**

భీమిని, నవంబర్ 20 : ప్రజలందరూ ఎన్నికల్లో బీఆర్ఎస్ బెల్లంపల్లి అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు సబ్బని కృష్ణ కోరారు. సోమవారం మండలంలోని వీగాం గ్రామంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే చిన్నయ్యతోనే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి దుర్గం చిన్నయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సబ్బని రాజేంద్ర ప్రసాద్, బర్ల స్రవంతి, అంబాల రాజన్న, మిట్టపల్లి కుమార్, పోశం, శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**గిరిజన గ్రామాల్లో బీఆర్ఎస్‌లో 100 మంది చేరికలు**

కాసిపేట, నవంబర్ 20 : కాసిపేట మండలంలోని గిరిజన గ్రామాలైన గట్రావ్‌పల్లి, సాలేగూడ, పెద్దాపూర్ గ్రామాలకు చెందిన 100 మంది యువకులు, మహిళలు, పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి 100 మందికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. కాసిపేట మండలంలో గత ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చారని, ఈ సారి మరింత ఎక్కువగా మెజార్టీ బీఆర్ఎస్‌కు వస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడె జంగు, బీఆర్ఎస్ గ్రామాల అధ్యక్షుడు పెంద్రం ప్రభాకర్, పెంద్రం సింగు, ఉప సర్పంచ్ మోతీరాం, నాయకులు సిడం గణపతి, పెంద్రం హన్మంతు, ఆత్రం మహేశ్, దండవేణి చందు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.




బెల్లంపల్లి : బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



తాండూర్: కర్షలగట్టం గ్రామంలో ప్రచారం చేస్తున్న బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, నాయకులు



భీమిని : వీగాం గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కాసిపేట : గట్రావ్‌పల్లి జీపీలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో బీఆర్ఎస్ నాయకులు



తాండూర్ :ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సాలిగామ బానయ్య, దత్తాత్రేయరావు, నాయకులు

## బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడికి పరామర్శ



గొల్లపల్లిలో కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

నెన్నెల, నవంబర్, 20 : గొల్లపల్లి గ్రామ బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు లింగంపల్లి రాజంను ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సోమవారం గొల్లపల్లి గ్రామంలో ఇంటి వద్ద పరామర్శించారు. రాజం తల్లి ఎల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఈ విషయం తెలుసుకొని రాజంను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నెన్నెల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సాగర్ గౌడ్, సర్పంచ్ ఇందూరి శశికళ రమేశ్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## దర్గాలో ప్రార్థనలు...



తాండూర్ దర్గాలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

తాండూర్, నవంబర్ 20 : సీఎం కేసీఆర్, బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ సోమవారం తాండూర్ మండల కేంద్రంలోని మగ్దుం షావలి దర్గాలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం, అభివృ ద్ధి కొనసాగాలంటే సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని, బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా దుర్గం చిన్నయ్య గెలువాలని కోరారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు రహమత్ ఖాన్, సాద్ బాబు, రవూఫ్, అదాంఖాన్, సాజిఖాన్, అక్తర్, హనీఫ్, ముజాహిద్, సాధిక్, గౌస్ ఖాన్, అజ్గార్ అలీ, వాజిద్ ఖాన్, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బుగ్గ రాజరాజేశ్వరాలయంలో కార్తీక పూజలు



బుగ్గ శివాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 20: కార్తీక పౌర్ణమి మొదటి సోమవారం సందర్భంగా బెల్లంపల్లి మండలంలోని కన్నాల శ్రీబుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొన్నది. బెల్లంపల్లి,తాండూర్, కాసిపేట మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు కోనేటిలో స్నానాలాచరించి రాజరాజేశ్వరుడికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవిశ్రీరాములు, కన్నాల సర్పంచ్ జిల్లపల్లి స్వరూప ఆధ్వర్యంలో బొర్లకుంట శ్రీనివాస్ స్రవంతి దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు వేణుగోపాల్‌శర్మ, సంతోష్, ఆలయ ధర్మకర్తలు సంతోష్‌కుమార్, సురేశ్‌కుమార్, జిల్లపల్లి వెంకటస్వామి, బావండ్లపల్లి గోపి, రాజన్న, లక్ష్మీనారాయణగౌడ్, క్లర్క్ భాను తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న సీఐ మహేందర్ రెడ్డి

కాసిపేట, నవంబర్ 20 : కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చొప్పరిపల్లి సమీపంలోని పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మందమర్రి సీఐ మహేందర్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌టీ బృందం, ఎఫ్ కంపెనీ 213 సీఆర్పీఎఫ్ మహిళా బెటాలియన్ ఫోర్స్‌తో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టీ బృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.